www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 24 నవంబర్ 2023

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

తుప్పల తొలగింపునకు చర్యలు

'ప్రజాశక్తి' కథనానికి అధికారుల స్పందన

తుప్పల తొలగింపును పర్యవేక్షిస్తున్న సర్పంచ్

ప్రజాశక్తి-మండపేట

ఏడిద నుంచి దుళ్ల వెళ్లే మెయిన్ రోడ్డులో రెండు వైపులా పెరిగిన తుప్పల తొలగింపునకు అధికారులు చర్యలు చేపట్టారు. తుప్పలు పెరిగి ప్రమాదాల సంభవిస్తున్నాయని ఇటీవల కాలంలో 'ప్రజాశక్తి'లో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు జెసిబి సాయంతో తుప్పలను గురువారం తొలగించారు. పనులను ఏడిద సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, ఎంపిటిసి సభ్యుడు పసుపర్తి నాగేశ్వరరావు, వార్డు మెంబర్ పిల్లుకూరి బుజ్జి, పంచాయతీ కార్యదర్శి వీర్రాజు తదితరులు పర్యవేక్షించారు. ప్రజలనుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని సర్పంచ్ అన్నారు.

'నాడు-నేడు'కు నిధుల లేమి

▸ పాఠశాలల్లో అసంపూర్తిగా నాడు నేడు పనులు

ప్రజాశక్తి-మామిడికుదురు

సర్కారు బడుల బలోపేతానికి కట్టుబడి ఉన్నాం, కార్పొరేట్ విద్యకు దీటుగా తీర్చిదిద్దుతామని పలువురు నేతలు, అధికారులు వివిధ సందర్భాల్లో చేసే ప్రసంగాలకు క్షేత్రస్థాయిలో పనులకు పొంతన కనబడటంలేదు. నాడు-నేడు ద్వారా రూ.కోట్లు, రూ.లక్షల వ్యయంతో అదనపు గదుల నిర్మాణంతో పాటు మధ్యాహ్న భోజన హాలు, మరుగుదొడ్ల నిర్మాణాలు, విద్యుత్ సదుపాయం, ఫుట్‌పాత్ టైల్స్‌తో పాఠశాలల రూపు రేఖలు మార్పిచేస్తున్నామని పాలకుల ప్రసంగాలు ప్రచార స్థాయికే పరిమితమవుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు.

మొదటి విడత నాడు-నేడు ప్రయోజనమెంత

మామిడికుదురు మండల పరిధిలో 59 మండల పరిషత్ స్కూల్స్, ఒక యూపీ స్కూల్, 12 హైస్కూళ్లలో సుమారు 5 వేల పైబడి విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. మొదటి విడత నాడు-నేడు నిధులతో ప్రాథమిక పాఠశాలలను రూ.లక్షల వ్యయంతో ఆధునీకరించిన పాశర్లపూడిలంక, ఆదుర్రు, మగటపల్లి, నగరం, మామిడికుదురు, ఈదరాడ, మొగలికుదురు ప్రాథమిక పాఠశాలలలో 3,4,5 తరగతుల విద్యార్థులను హైస్కూల్స్‌లో విలీనం చేయడంతో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి ఆధునీకరించబడిన స్కూల్స్ వెలవెలబోతున్నాయి. లూటుకుర్రులో మెయిన్ ప్రాథమిక పాఠశాల ఫౌండేషన్‌కే పరిమితమే కావడంతో ప్రక్కనే ఉన్న హైస్కూల్లో సర్దుకోవలసిన దుస్థితి నెలకొంది. మొదటి విడత నాడు-నేడు నిధులతో పాఠశాలలు, ఉపాధ్యాయులు సొంత ఖర్చుతో పనులు పూర్తి చేసిన కొంత మందికి బిల్లులు రాని పరిస్థితులు నెలకొన్నాయి. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుండటంతో ఆ బిల్లులు వస్తాయా, రావా అనే ఆందోళనతో చేసిన అప్పులు తీర్చేదెట్లా అని పలువురు ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాశర్లపూడి కైకాలపేటలో పాఠశాల ఆధునీకరణ పూర్తి చేసినా ప్రహరీ విస్తరించి అదనపు గది నిర్మాణానికి ఫౌండేషన్ వేసి వదిలివేసిన పరిస్థితి నెలకొంది. అసంపూర్తి అదనపు గది నిర్మాణ వ్యయంతో ప్రహరీ నిర్మిస్తే ప్రయోజనముండేదని విద్యాకమిటీ పెద్దలు పేర్కొన్నారు. ఆదుర్రు బౌద్ధస్థూపం గరువు ప్రాథమిక పాఠశాలలో సుమారు 30 పైబడి విద్యార్థులున్నా మంజూరు కాకపోవడంతో చాలా చోట్ల పనులు విద్యార్థులు శిథిల రేకుల షెడ్డులో అవస్థలు పడుతున్నారు. నాడు-నేడు నిధులతో నిర్మాణాలు చేపట్టవలసిన ఆవశ్యకత ఉన్న నిబంధనల పేరుతో పాఠశాల ఆధునీకరణకు నోచుకోలేదు. మగటపల్లిలో మెయిన్ ప్రాథమిక పాఠశాల కార్పొరేట్ స్థాయిలో ఆధునీకరించినా ఆకతాయిలు, మందుబాబులు ప్రహరీ దూకి డైనింగ్ టేబుల్స్ పగలకొట్టిన సంఘటనలు చోటు చేసుకున్నాయి.

లూటుకుర్రులో ఫౌండేషన్‌తో నిలిచిపోయిన నాడు నేడు పనులు

నాడు-నేడు రెండవ విడత నిర్మాణం పూర్తయ్యేదెప్పటికో

మండల పరిధిలో మౌలిక సదుపాయాలకు సంబంధించి 43 అంశాలు ఆధునీకరించేందుకు 21 పాఠశాలలకు రూ.683 లక్షలు నిధులు కేటాయించారు. నిధులు పూర్తిస్థాయిలో మంజూరు కాకపోవడంతో చాలా చోట్ల పనులు నిలిచిపోయి భవన నిర్మాణ మెటీరియల్స్‌తో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. మరో నాలుగు మాసాల్లో సార్వత్రిక ఎన్నికలు నోటిఫికేషన్ వెలువడనుండటంతో ఈ లోగానైనా పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేస్తే పనులు పూర్తి అయి నాడు-నేడు రెండో విడత కల సాకారమవుతుందని స్థానికులు విన్నవిస్తున్నారు.

జీరో బ్యాలెన్స్‌లు చూపిస్తున్న ఎస్ఎంసి ఖాతాలు

పాఠశాలల అభివృద్ధికి, నిర్వహణకు రావాల్సిన ఎస్ఎంసి నిధులు నిలిచిపోయాయి. ఆరు నెలల నుంచి ఎస్ఎంసి ఖాతాలు జీరో బ్యాలెన్స్‌లు చూపిస్తున్నాయి. పాఠశాల యాజమాన్య కమిటీ ఆమోదంతో ఆ నిధులు డ్రా చేసి విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడం, బోధనకు అవసరమైన సామగ్రి సమకూర్చడంతో పాటు, స్టేషనరీ, గ్రంథాలయం, తాగునీటి సౌకర్యం, విద్యుత్ బిల్లు చెల్లింపులకు సంబంధించి మొత్తం 26 అంశాలకు వినియోగిస్తారు. ఈ నిధులు నిలిచిపోవడం తమ సొంత నిధులు వెచ్చించి నిర్వహణ చేపడుతుండటంతో నెల నెలకు భారం పెరిగిపోతుందని ప్రధానోపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

త్వరితగతిన పనులు పూర్తి చేస్తాం

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం మనబడి నాడు-నేడు కార్యక్రమం చేపట్టింది. దీనిలో భాగంగా రెండు విడతల నిధులు మంజూరయ్యాయి. మూడవ విడత నిధులు మంజూరైన వెంటనే మిగిలిన పనులు పూర్తి చేస్తాం.

-ఎం. వెంకన్నబాబు ఎంఇఒ-2, మామిడికుదురు

మగటపల్లి ప్రాథమికపాఠశాల వద్ద ధ్వంసమైన డైనింగ్ హాల్ గ్రానైట్ బల్లలు

పేదలకు ఆసరాగా ప్రభుత్వం

కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్ తదితరులు

వైఎస్ఆర్ కళ్యాణమస్తు వైయస్సార్ షాదీ తోఫా పథకాలతో పేదలకు ఆసరాగా ప్రభుత్వం నిలిచిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. గురువారం సిఎం జగన్ తాడే పల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో ఈ ఏడాది జూన్ నుండి సెప్టెంబరు వరకు గల నాలుగో త్రైమాసికంలో పెళ్లిళ్లు నిర్వహించుకున్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, వికలాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలో జంటలకు వైఎస్ఆర్ కళ్యాణ మస్తు, షాదీ తోఫా నిధులను వారి బ్యాంకు ఖాతాలకు ప్రత్యక్ష నగదు బదిలీ విధా నంలో జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జెసి ఎస్‌నుపూర్ అజయ్, ఎంపీ చింతా అనురాధ, ఎంఎల్‌సిలు కుడిపూడి సూర్య నారాయణ రావు,బొమ్మి ఇజ్రాయిల్ వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ త్రైమాసికంలో ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన 151 జంటలకు రూ.151 లక్షలు, ఎస్‌సి కులాంతర వివాహం వివాహం చేసుకున్న నాలుగు జంటలకు రూ.4.80 లక్షలు, ఎస్‌టి వర్గాలకు చెందిన రెండు జంటలకు రూ.రెండు లక్షలు, బిసి సామాజిక వర్గానికి చెందిన 177 జంటలకు రూ.89.50 లక్షలు, బిసి కులాంతర వివాహం చేసుకున్న 17 జంటలకు రూ.12.75 లక్షలు, మైనారిటీ లకు సంబంధించి ఒక జంటకు రూ.లక్ష, మైనారిటీ కులాంతర వివాహం ఒక జంటకు రూ.1.20 లక్షలు, నాలుగు వికలాంగ జంటలకు రూ. 1.50 లక్షలు చొప్పున రూ.6 లక్షలు, రెండు భవన నిర్మాణ కార్మిక జంటలకు రూ.40 వేలు చొప్పున రూ.80 వేలు ఆర్థిక సాయాన్ని అందించామ న్నారు. స్థానిక పార్లమెంట్ సభ్యురాలు చింత అనురాధ మాట్లాడుతూ వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకాలు పేద కుటుంబాలలో అమ్మాయిల వివాహ ఖర్చులకు ఆలంబనగా మారాయన్నారు. రు.. పి గన్నవరం ఎంఎల్‌ఎకొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ పేద ఇంటి ఆడపిల్లల వివాహాలు నేత్రపర్వంగా సజావుగా నిర్వహింపచేసేందుకు మంగళకరమైన పథకం కళ్యాణ మస్తు అన్నారు. కార్యక్రమంలో హితకారిణి సమాజం చైర్‌పర్సన్ కాశి బాల మునికుమారి, పురపాలక సంఘ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారులు ఇ.జ్యోతిలక్ష్మి దేవి, డిఆర్‌డిఒ పీడీ వి.శివశంకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం : ఎంఎల్ఎ చిర్ల

ప్రజాశక్తి-ఆలమూరు

లబ్ధిదారునికి పట్టా అందజేస్తున్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

అర్హతే ప్రామాణికంగా, పారదర్శకంగా పేదలకు సొంతింటి కల సాకారమైందని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. నవరత్నాలు పథకాల్లో పేదలకు ఇళ్ల కార్యక్రమంలో భాగంగా చొప్పెల్లలో 437 ఇళ్ల పట్టాలను లబ్ధిదారులైన మహిళలకు గాజులు, పసుపు, కుంకుమతో పాటు కొత్తపేట ఆర్‌డిఒ ఎం.ముక్కంటితో కలిసి గురువారం పంపిణీ చేశారు. అలాగే 55 లంక పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ముందుగా ఆ గ్రామంలో రూ 35 లక్షలతో నిర్మించిన సచివాలయం రూ.21.80 లక్షలతో నిర్మించిన ఆర్‌బికె భవనాన్ని ఆ గ్రామ సర్పంచ్ దంగేటి చంద్రకళ, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు తోరాటి సీతామహాలక్ష్మితో కలిసి ప్రారంభించారు. జగనన్న కాలనీకి భూములు ఇచ్చిన రైతులను ఎంఎల్ఎ అభినందించారు. అలాగే ఎతలూరులో రూ. 40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ఆ గ్రామ సర్పంచ్ మార్గాని కరుణ ఏసు, వైసిపి సీనియర్ నేత నామాల శ్రీనివాస్‌లతో కలిసి ఎంఎల్ఎ ప్రారంభించారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, ఎఎంసి ఛైర్మన్ యనమదల నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి తోరాటి రాంబాబు, ఉప సర్పంచ్ తోరాటి దుర్గారావు, తహశీల్దార్ ఐపి.శెట్టి, ఎంపిడిఒ జాన్ లింకన్, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పాల్గొన్న ఉద్యాన విద్యార్థులు,నాయకులు, రైతులు

ఉద్యాన విద్యార్థుల గ్రామీణ భాగస్వామ్యంపై సదస్సు

ప్రజాశక్తి - అంబాజీపేట

గంగలకుర్రు అగ్రహారంలో గురువారం ఉద్యాన విద్యార్థులు గ్రామీణ భాగస్వామ్య అంశంపై విశ్లేషణాత్మక సదస్సును గురువారం ఏర్పాటు చేశారు. గ్రామపటం, క్రాప్ క్యాలెండర్, చిత్రాలు చిత్రీకరించారు. వీటి ద్వారా సాగు వివరాలు, పాఠశాలలు, దేవాలయాలు, సహజ వనరులు, ఆర్‌బికె కేంద్రం, దేవాలయాలు, గ్రామ, మండల, జిల్లా ప్రభుత్వ కార్యాలయాలు, వివరించారు.ఆర్ బికె ల వద్ద కొబ్బరి కొనుగోలు కొరకు ఇ- సమద్ధి యాప్ నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి మౌనిక, స్థానికులు, నాయకులు, రైతులు, పాల్గొన్నారు.

డాక్టర్ యనమలకు పరామర్శ

ప్రజాశక్తి-రామచంద్రపురం

వైద్య నిపుణులు, ఉభయ గోదావరి జిల్లాల వైసిపి వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ యనమల మురళీకృష్ణ మాతృమూర్తి అనంతలక్ష్మి ఇటీవల మృతి చెందారు. మురళీకృష్ణను రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆయన తనయుడు సూర్య ప్రకాష్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఇళ్ల సూర్యనారాయణ తదితరులు గురువారం పరామర్శించారు. అనంతలక్ష్మి మృతికి సంతాపం తెలియజేశారు.

కార్టూ'నిజం'

ఈ రోజు... కేసు ఎవరిమీద పెడదాం సార్..!!!

ఓటే వజ్రాయుధం

ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీలతో డిఆర్ఒ సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

ప్రజాసామ్య వ్యవస్థలు అంచెలంచెలుగా ఏర్పడి పరిడవిల్లేందుకు ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో డిఆర్ఒ చాంబర్ నందు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఓటర్ల జాబి తా సంక్షిప్త సవరణ లోని పురోగతిని ఆయన వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా కచ్చితత్వంతో రూపొం దించేందుకు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నా యని. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ సవరణ ప్రక్రియలో తమ వంతు భాగస్వా మ్యం వహించి ప్రక్రియ సజావుగా జరగ డానికి సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ సవరణ ప్రక్రియలో ఒకే డోర్ నెంబర్లులో పదిమంది ఓటర్లు పైబడి ఉన్నట్లయితే వారిని సర్వే ద్వారా గుర్తించి వేరే డోర్ నెంబరు కేటాయిస్తారన్నారు.కొత్తగా అర్హులైన మరియు వదిలివేయబడిన ఓటర్లను చేర్చడం జాబితా సవరణ యొక్క ప్రాథమిక లక్ష్యమని, ప్రత్యేక ఓటరు జాబితా సంక్షిప్త సవరణ 2024లో ఓటర్ల జాబితాలో ఏదైనా తప్పుగా చేర్చడంపై అభ్యంతరాలను తెలపవచ్చునన్నారు. జనవరి 1, 2024 నాటికి లేదా అంతకు ముందు 18 సంవత్సరాలు పూర్తి చేసిన లేదా పూర్తిచే సుకున్న వారు ఓటర్లుగా నమోదు కావడానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. జనవరి 5న ఓటర్ల జాబితా తుది ప్రచురణ చేస్తారన్నారు. భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు 2024 సార్వత్రిక ఎన్నికలకు జనవరి 1, 2024తో అర్హత తేదీగా ఓటర్ల జాబితాల సంక్షిప్త సవరణను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపు, సవరణ కోసం దరఖాస్తులు డిసెంబర్ 9 వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఓటర్ జాబితా భారత ఎన్నికల సంఘం మార్గద ర్శకాలు అనుగుణంగా జరుగుతున్నది లేనిది పర్యవేక్షించడానికి ఎన్నికల సంఘం నియమించిన పరిశీలకులు యువరాజ్ (పరిశ్రమల శాఖ కమిషనర్) ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకం, కచ్చితత్వంతో క్షేత్రస్థాయిలో జరుగు తున్నది లేనిది పరిశీలిస్తారన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా పంచాయతీల పరిధిలో కేంద్రం విడుదల చేసిన నిధులు వినియోగంపై కేంద్రం ఆర్థిక సంఘ సంచాలకులు శోభిత గుప్తా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తారని ఆయన తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సందేహాలను నివత్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం తరపున కారం వెంకటేశ్వరరావు, బిజెపి తరపున డి.రాజేష్, టిడిపి తరపున అల్లాడి స్వామి నాయుడు, వైసిపి తరపున షేక్ అబ్దుల్ ఖాదర్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున యార్లగడ్డ రవీంద్ర, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న డిఆర్ఒ సత్తిబాబు

అవగాహనా సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ సురేంద్ర

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఆటో డ్రైవర్లు, స్కూల్ బస్సు డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించి ప్రమాదాలు నివారించడానికి కృషి చేయాలని ద్రాక్షారామ ఎస్ఐ డి.సురేంద్ర విజ్ఞప్తి చేశా రు. ఆయన గురువారం ద్రాక్షా రామ పోలీస్ స్టేషన్ వద్ద పోలీస్ స్టేషన్ వద కోనసీమ జిల్లా ఎస్పీ ఆదేశాలతో, రామ చంద్రాపురం డిఎస్‌పి సూచనలతో జరిగిన అవగాహనా సదస్సులో మాట్లాడుతూ స్కూల్ బస్, ఆటో డ్రైవర్ లకు వాహనాల్లో పిల్లలు ఉన్నప్పుడు ప్రమాదకరంగా నడపవద్దని అన్నారు. పిల్లలను క్షేమం గా వారి ఇళ్ళకు చేర్చమని, ట్రాఫిక్ నిబంధనలు పాటించమని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని తెలిపారు. ఈ సదస్సులో ద్రాక్షారామ పరిసర ప్రాంతాలు స్కూల్ బస్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

పట్టా భూములు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-మామిడికుదురు(పి.గన్నవరం)

ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పట్టా భూములను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. పి.గన్నవరం మండలం బెల్లంపూడి సర్పంచ్ బండి మహాలక్ష్మి అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో 61 ఎకరాల 50 సెంట్లు పెరుగులంక భూములను 184 మంది రైతులకు అయిదు సంవత్సరాల లీజుకు పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ ముక్కంటి, తహశీల్దార్, ఆర్ఐ, పంచాయతీ సిబ్బంది, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

లీజు పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎచిట్టిబాబు, ఆర్‌డిఒ

ఎఎంసి మాజీ ఛైర్మన్ బాబులు ప్రథమ వర్ధంతి

ప్రజాశక్తి-అంబాజీపేట

అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గణపతి బాబులు ప్రథమ వర్ధంతి గురువారం జరిగింది. మండల టిడిపి శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొని టిడిపి నియోజకవర్గ టూ మెన్ కన్వీనర్ నామన రాంబాబు చేతుల మీదుగా గణపతి వీర రాఘవులు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వక్కలంక బుల్లియ్య, డి.శ్రీను రాజు, గూడాల ఫణి, బి.పెదబాబు, చిన్నం బాలవిజయారావు, ఎన్‌వి.సుబ్బారావు, పి.గన్నవరం సర్పంచ్ బొండాడ నాగమణి, జనసేన ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు,ఎ.సూరిబాబు,చిట్టూరి శ్రీనివాస్, మద్దాల సుబ్బారావు, పి.గన్నవరం నియోజవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రభుత్వ లక్ష్యాల ప్రకారం కులగణన నిర్వహించాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా కుల గణన సర్వే చేపట్టాలని మండల ప్రజాపరిషత్ పరిపాలనాధికారి కారుపల్లి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

మామిడికుదురు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం కుల గణన పై కార్యదర్శులు సచివాలయ ఉద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. 14 అంశాలపై సంబంధించిన వివరాలు తీసుకోవాలన్నారు. ఈనెల 27 నుంచి డిసెంబర్ 10 వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రియాజ్ హుస్సేన్, ఇఒపిఆర్‌డి తోట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎంఎల్‌సి తోట

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

గ్రామాభివృద్ధికి వైసిపి ప్రభుత్వం కృషి చేస్తోందనిఎం ఎల్ సి తోట త్రిమూర్తులు అన్నారు. పడమర, కపిలేశ్వరపురం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఆయన గురువారం ప్రారంభించారు. పడమర కండ్రికలో గ్రామ సర్పంచ్ తిరునాతి ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్‌సి తోట పాల్గొని ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులు రూ.21.80లక్షలతో నిర్మించిన ఆర్‌బికెను, రూ.25 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, మండల పరిషత్ నిధులు రూ.8.50 లక్షలతో నిర్మించిన ఎస్‌సి కమ్యూనిటీ భవనాన్ని, ఎన్‌ఆర్‌ఇజిఎస్, ఆరోగ్య శాఖ నిధులు రూ.20.80లక్షలతో నిర్మించిన వైఎస్‌ఆర్ విలేజ్ క్లినిక్‌ను, రూ.15.10లక్షల తో నిర్మించిన సిసి రహదారులను ప్రారంభించారు. కపిలేశ్వరపురంలో ఎన్‌ఆర్‌ఇజిఎస్ జిపి నిధులు రూ.57.20లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను, రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. జలజీవన నిధులు రూ. 2.15 కోట్లతో చేపట్టే రెండు వాటర్ ట్యాంక్ నిర్మాణాలకు ఎంఎల్‌సి తోట శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, పుట్టా కష్ణ బాబు, చుండ్రు చిట్టి బాబు, సిరిపురపు శ్రీనివాస్, రెడ్డి రాధాకృష్ణ, కవల శ్రీనివాస్, తమ్మన నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

అంగరలో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్‌సి తోట

ఇప్పనపాడులో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-మండపేట

ఇప్పనపాడు గ్రామంలో 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమం గురువారం జరిగింది. ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఇంటింటికీ పర్యటించి అక్కడి ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాలు మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటింటికి నీరు, పూర్ టు రిచ్, బిసి రక్షణ చట్టం గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రజలు వైసిపి ప్రభుత్వం మీద విసిగి చెంది టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వం కోసం ఎదురుచూస్తున్నారని ఎంఎల్ఎ వేగుళ్ల అన్నారు. బటన్ నొక్కడం తప్ప వైసిపి ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ప్రజలు చెప్పడం హర్షణీయమన్నారు. సంకీర్ణ ప్రభుత్వంతోనే ప్రతి ఒక్కరి భవిష్యత్తుకు నమ్మకమైన గ్యారెంటీ ఉంటుందనిఅన్నారు. సమసమాజత్వాన్ని స్థాపించా లన్నదే జనసేన టిడిపి ధ్యేయం అన్నారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరణ

ప్రజాశక్తి-మండపేట

సచివాలయంలో 23,24 వార్డుల ప్రజలకు నాలుగున్నర సంవత్సరంలో వివిధ పథకాలు ద్వారా రూ.20.93కోట్లతో చేకూరిన లబ్ధిని చూపే డిస్ప్లేబోర్డు, వైసిపి పార్టీ జెండాను ఆ పార్టీ నేతలు అవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం స్థానిక 11వ సచివాలయం ఆవరణలో ఆయా వార్డు కౌన్సిలర్లు ముక్కా లోవలక్ష్మి దాలియ్య, జొన్నపల్లి విజయలక్ష్మి సత్తిబాబుల ఆధ్వర్యంలో గురువారం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రెడ్డి రాజాబాబు,టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు హాజరయ్యారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సబ్బులు, నూనె అందిస్తున్న ఛైర్‌పర్సన్ రాణి

పట్టణ పరిశుభ్రతలో కార్మికుల కృషి అభినందనీయం

ప్రజాశక్తి-మండపేట

పట్టణ పరిశుభ్రతలో కార్మికుల చేస్తున్న కృషి అభినందనీయమనిమున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. మండపేట పురపాల సంఘ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు, కౌన్సిల్ విప్ పోతంశెట్టి వర ప్రసాద్, కౌన్సిల్ సభ్యులు కొబ్బరినూనె, సబ్బులు గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ కనకరాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ లావణ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో వంట సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్ర ప్రభుత్వం గోరుముద్ద పథకంకింద మంజూరు చేసిన వంట సామగ్రిని శివల జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం పంపిణీ చేశారు. మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఇళ్ల సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ అనసూరి సాయిబాబు, హెచ్ఎం కపాలాల్ చేతుల మీదుగా అందజేశారు. ఇళ్ల సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను చదువుతోపాటు ఆటల్లో రాణించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం శివల ప్రాథమిక పాఠశాలలో నూ వంట సామగ్రిని కుకింగ్ ఏజెన్సీకి అందజేశారు. ప్రధానోపాధ్యాయులు వివిఎస్ వర్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నల్లమిల్లిలో 'పశు విజ్ఞాన బడి'

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం నల్లమిల్లిలో గ్రామ సర్పంచ్ గోకరకొండ శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం పశు విజ్ఞానబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యాధికారి డాక్టర్.వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు పశువు పోషణ కోసం అవగాహన కల్పించారు. అనంతరం పశువులకు వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. మంచి ప్రభావం దష్యా పశువులను ఆరుబయట ఉంచడం అంత మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ విజయరెడ్డి, వాలంటీర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మద్యం కోసం తల్లి హత్య

ప్రజాశక్తి - మండపేట

మద్యానికి డబ్బులు ఇవ్వకపోవడంతో తల్లిని హత్య చేసిన ఘటన మండలంలోని కేశవరంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... కేశవరం దేవుడు తాళ్లుకాలనీ దళితపేటలో పోసుపో సరోజిని అంగన్‌వాడీ ఆయాగా పని చేస్తోంది. ఆమెకు ముగ్గురు కుమారులు ఉన్నారు. ఆమె రెండో కుమారుడు ప్రసన్నకుమార్‌ను చిన్న తనంలోనే బంధువులకు దత్తత ఇచ్చారు. భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి ప్రసన్నకుమార్ వాడపల్లిలో నివాసం ఉంటున్నాడు. అడపాదడపా కేశవరం గ్రామానికి సరోజిని వద్దకు వచ్చి చూసి వెళ్తుండేవాడు. కొంతకాలం క్రితం అతని భార్య మరణించింది. అప్పటి నుంచి తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. విశాఖలో ఈ మేరకు చికిత్స పొందుతున్నాడు. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో కేశవరంలో తల్లి సరోజిని వద్దకు వచ్చాడు. మద్యం సేవించడానికి డబ్బులు అడిగాడు. దానికి ఆమె నిరాకరించింది. ఆగ్రహంతో చెక్కతో తల్లిపై దాడి చేశాడు. తల్లి కేకలు వేయడంతో మరో కుమారుడు పోసుపో వెంకటరత్నం అడ్డుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంతో వెంకటరత్నం కూడా గాయపడ్డాడు. తీవ్రగాయాలైన సరోజిని అక్కడికక్కడే మృతి చెందింది. బాధితుల ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్ఐ శివకృష్ణ కేసు నమోదు చేశారు. సిఐ శ్రీధర్‌కుమార్ కేసు దర్యాప్తు చేపట్టారు. మతురాలి కుటుంబాన్ని అంగన్‌వాడి నాయకులు రాణి, బేబి కుమారి, అమ్ములు, సూపర్‌వైజర్లు సత్యవేణి, రత్నకుమారి, సింహాచలం తదితరులు పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

లారీ, వ్యాన్‌లను ఢీకొట్టిన బస్సు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

ఆగివున్న లారీ, వ్యాన్‌లను ఓ ప్రయివేటు బస్సు ఢీకొట్టింది. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున జగ్గంపేటలో చోటు చేసుకుంది. స్థానిక హెచ్‌సి పి.రామకృష్ణ తెలిపిన వివరాల మేరకు జగ్గంపేటలోని జెవిఆర్ కాంప్లెక్స్ వద్ద గురువారం తెల్లవారుజామున రోడ్డుపక్కన ఆగివున్న లారీ, వ్యాన్‌లను విశాఖ నుంచి రాజమహేంద్రరం వెళ్తున్న ఓ ప్రయివేటు బస్సు అతివేగంగా వచ్చి ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదని, వాహనాలు పాక్షికంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. ట్రాలీ డ్రైవర్ సుభాన్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

యుటిఎఫ్ ప్రత్తిపాడు మండల అధ్యక్షునిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి- ఏలేశ్వరం

యుటిఎఫ్ ప్రత్తిపాడు మండల అధ్యక్షునిగా లంపకలోవ పాఠశాల ఉపాధ్యాయుడు కోడి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ప్రత్తిపాడు మానవ వనరుల కేంద్రంలో గురువారం ఈ ఎన్నిక జరిగింది. సంఘం గౌరవ అధ్యక్షునిగా ఆర్.సూర్యనారాయణ, సహ అధ్యక్షునిగా ఎస్.నాగేశ్వరరావు, సహ అధ్యక్షులుగా సిహెచ్‌వి.సూర్యావతి,ప్రధాన కార్యదర్శిగా డి.రాజబాబు, కోశాధికారిగా ఎంవి.రమణ, ఎఫ్‌డబ్ల్యూస్ కార్యదర్శిగా వి.రవితేజ, మహిళా కార్యదర్శిగా టి.రమాదేవి, కార్యదర్శులుగా జిఎస్.ప్రసాద్‌బాబు, పి.ఏడుకొండలు, పి.రమేష్, పి.సత్యమూర్తి, పి.సోమ శేఖర్‌దొర, కె.లక్ష్మీనారాయణ, ఎన్.తలుపులు, టి.సతీష్, ఆడిటర్‌గా ఎం.స్వామికుమార్ ఏకగ్రీవంగా ఎన్నుక య్యారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా రామలింగేశ్వరరావు, గణేష్, వీరబాబు, చిత్రా అప్పారావు ఎన్నియ్యారు. ఈ సందర్భంగా కోడి శ్రీను మాట్లాడారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా పాటుపడతానన్నారు. తనను మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సహచర ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల అధికారిగా బి.నూకరాజు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎవివి.గణేష్, ఐవి.ప్రసాద్‌రావు, సిహెచ్.సత్యనారాయణ, ప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు జగన్‌కే సాధ్యం : ఏసురాజు

ప్రజాశక్తి - కాజులూరు

సంక్షేమ పథకాల అమలు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే సాధ్యమని వైసిపి మండల అధ్యక్షులు గుబ్బల ఏసురాజు అన్నారు. బుధవారం పల్లిపాలెంలో సర్పంచ్ వడ్డపాటి భాస్కరరావు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. సచివాలయ వ్యవస్థతో పాలనను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. తొలుత గ్రామంలో వైసిపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు వనుం వెంకటసుబ్బారావు, ఎంపిపి మాత భారతి, పల్లిపాలెం, గొల్లపాలెం సహకార సంఘ అధ్యక్షులు బి.రామారెడ్డి, సత్తి శ్రీరామారెడ్డి, ఎంపిటిసి సభ్యులు మేడిశెట్టి శ్రీను, గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు రాయుడు విజయభాస్కరరావు, పెంకే వెంకటరమణ, కాలా నరసింహమూర్తి,, శీలం వీర వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

'టిడిపితోనే మహిళల అభివృద్ధి'

ప్రజాశక్తి -కరప

టిడిపి ప్రభుత్వం వస్తేనే మహిళలు అభివృద్ధి చెందుతారని, టిడిపి సర్కారే మహిళలకు పెద్దపీట వేస్తుందని ఆ పార్టీ ఆరోగ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కరపలో టిడిపి మండల అధ్యక్షుడు దేవు వెంకన్న ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇంటింటా తిరిగి మినీ మేనిఫెస్టోను వివరించారు. కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మహిళలకు ఎప్పుడూ పెద్దపీట వేస్తారన్నారు. గత టిడిపి ప్రభుత్వంలోనూ మహిళల కోసం పలు పథకాలను అమలు చేశారన్నారు. డ్వాక్రా పథకంతో ఎంతో మంది మహిళలకు ఆర్థిక చేయూతను ఇచ్చారన్నారు. రానున్న కాలంలో టిడిపిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల వెంకటరమణ, గుబ్బల భాస్కరరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాండ్లు, కరపత్రాలు అందిస్తున్న వెంకటేశ్వరరావు

యానాం వార్తలు

పోలీసుల నిర్లక్ష్యంపై మత్స్యకారులు ఆందోళన

ప్రజాశక్తి - యానాం

బోటు దగ్ధం కేసులో నిందితులను పట్టుకోవడంలో పోలీసనులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ మత్స్యకారులు గురువారం స్థానిక ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయం సమీపంలోని జెండా స్తంభం వద్ద ఆందోళనకు దిగారు. ఇటీవల సావిత్రి నగర్‌లో కామాడి భైరవ స్వామికి చెందిన బోటును దుండగులు తగలబెట్టారు. ఈ నేపథ్యంలో పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. స్థానికులు ఐదుగురు అనుమానితులను పేర్లు తెలిపినా నిందితులను పట్టుకోకపోవడంతో మత్స్యకారులు ఆందోళనకు దిగారు. నిందితులను పట్టుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు. సావిత్రి నగర్ లో మద్యం అక్రమ వ్యాపారం యథేచ్ఛగా జరుగుతుందని, తాగిన మైకంలో కొంతమంది వ్యక్తులు ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మద్యం దుకాణాలను మూసివేయాలని కోరారు. స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ధర్నా ప్రాంతానికి చేరుకుని మత్స్యకారులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు యానంలోనే కాకుండా పుదుచ్చేరి వ్యాప్తంగా కూడా జరుగుతున్నాయన్నారు. పోలీసులు నిందితులను పట్టుకోకపోవడంపై ఆయన అసహనాన్ని వ్యక్తం చేశారు. నిందితులను పట్టుకుని బాధితులకు న్యాయం చేయాలని ఆర్ఎఒ మునిస్వామిని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

వృద్ధులకు, పిల్లలకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - యానాం

యానాంకు చెందిన తలాటం వెంకటేశ్వరమ్మ నాలుగో వర్ధంతి సందర్భంగా కోరంగిలోని దుర్గా మల్లేశ్వరి ఆశ్రమంలో వృద్ధులు, బాలలకు దుప్పట్లు పంపిణీ చేశారు. వెంకటేశ్వరమ్మ కుమారుడు తలాటం ప్రకాశరావు తన తల్లి జ్ఞాపకార్థం వీటిని అందించారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు, బాలలకు విందు ఏర్పాటు చేశారు. ముందుగా వెంకటేశ్వరమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

మల్లాడికి స్వల్ప అస్వస్థత

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దరియాలతిప్పలోని గురువారం తన స్వగృహంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉన్నట్టుండి స్పృహ తప్పి పడిపోయారు. వెంటనే కుటుంబ సభ్యులు హుటాహుటిన యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం ఆయన ఇంటికి చేరుకున్నారు.

27 నుంచి కుల గణన

ప్రజాశక్తి - పెదపూడి

ఈ నెల 27 నుంచి కుల గణన చేపట్టడం జరుగుతుందని ఇఒపిఆర్‌డి ఎంఎస్ఎన్.రెడ్డి తెలిపారు. రామేశ్వరం సచివాలయంలో కుల గణనపై వాలంటీర్లకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కుల గణనలో సంచార జాతుల వారిని పరిగణనలోకి తీసుకోరాదన్నారు. ఈ గణనను ఆధారంగా చేసుకునే ఎటువంటి కుల ధృవీకరణ పత్రాలైనా మంజూరు అవుతాయని చెప్పారు. కుల గణనలో ఏవైన సందేహాలు ఉంటే కుల గణన ప్రత్యేక అధికారి శేషు కుమారిని సంప్రదించాలని సూచించారు. ఈ సమవేశంలో సర్పంచ్ కొటికలపూడి చినబాబు, సచివాలయ కార్యదర్శి అచ్చిరాజు, వాలంటీర్లు పాల్గొన్నారు.

నందిరేవులో కార్తీక వనభోజనాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

పంచాయతీ నందిరేవులో కనకదుర్గమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కార్తీక వన సమారాధన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు పాల్గొని వనభోజనాలు చేశారు. ఈ వనభోజనాలకు పలువురు ఆర్థికంగా సాయం చేశారని నిర్వాహకులు తెలిపారు.

కులగణనపై టిడిపి విమర్శలు సరికావు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

బిసిల సంక్షేమంపై మాట్లాడే నైతిక అర్హత తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులేదని జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షుడు మొహ్మద్ ఆరిఫ్ విమర్శించారు. గురువారం ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా టిడిపి, జనసేన నాయకులు బిసిల సంక్షేమంపై, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ గందరగోళాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు హయాంలో చేనేత కల్లుగీత కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరిగినప్పుడు ఈ బిసి నాయకులంతా ఏమయ్యారని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను నిర్వీర్యం చేసి వందలాది బిసి హాస్టల్స్‌ను మూసివేసి బిసి విద్యార్థులకు తీరని అన్యాయం చేసినప్పుడు ఈ నాయకులు ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. తమ న్యాయమైన కోర్కెల సాధన కోసం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన నాయీ బ్రాహ్మణ సోదరులను తోకలు కత్తిరిస్తానని అవమానించినప్పుడు వీరంతా ఎందుకు గర్జించలేదన్నారు.

మీనానగరంలో ఆర్‌బికె ప్రారంభం

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి వనిత

ప్రజాశక్తి-చాగల్లు

విత్తనం నుంచి పంట అమ్మకం వరకు ప్రతి రైతన్నను ప్రతి అడుగులో చెయ్యి పట్టుకొని నడిపించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 10,778 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు రాష్ట్ర హోమ్ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. చాగల్లు మండలం మీనానగరంలో చాగల్లు సచివాలయం-5 సంబంధించిన నూతన రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి గురువారం ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో మీనానగరంలో రూ.21.8 లక్షల వ్యయంతో నూతన ఆర్‌బికెను నిర్మించారు. ముందుగా ఆర్‌బికె ప్రాంగణంలో డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

గోపాలపురంలో 'బాబు ష్యూరిటీ..'

మహాశక్తి పథకాలను వివరిస్తున్న బోసుబాబు

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని గోపాలపురంలో గురువారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు పాలూరి బోసు బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మహిళలతో ఇంటింటికీ తిరుగుతూ మహాశక్తి పథకాలను వివరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి బోసు బాబు మాట్లాడారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ ఆదేశాల మేరకు గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ మహాశక్తి పథకాలను ప్రజలకు కరపత్రాలు ద్వారా వివరించారు. మహిళలని మహాశక్తిగా రూపొందించి సమాజ అభివృద్ధికి వారి తోడ్పాటు పూర్తిగా అందేలా టిడిపి చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దారా రామకృష్ణ, తుట్ట వెంకటపతి, అరవకొండ, కె.సత్యవతి, పి.ధర్మానకుమారి, ఎన్.సూర్యవతి, జి.అనంతలక్ష్మి, ఆర్.లక్ష్మి, జి.సత్యవేణి, శ్రీదేవి, సుజాత పాల్గొన్నారు.

ప్రభుత్వ నూతన భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఎంఎల్ఎకు స్వాగతం పలుకుతున్న పురోహితులు

మండలంలోని మోర్త గ్రామంలో రూ.43.00 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనం, రూ.21.80 లక్షల వ్యయంతో నిర్మించిన ఆర్‌బికె భవనాలను గురువారం నిడదవోలు ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిటికెన సుజని, సొసైటీ అధ్యక్షుడు ఆలపాటి నరేంద్ర, ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి, జెడ్‌పిటిసి నందిగామ భాస్కర రామయ్య, పాల్గొన్నారు.

పాఠశాలలో డిఇఒ తనిఖీ

ప్రజాశక్తి-నల్లజర్ల

దూబచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి అబ్రహాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏడో తరగతి విద్యార్థుల గణితముకు సంబంధించిన నోట్ బుక్స్‌ను పరిశీలించారు. పాఠశాలల్లో ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన ఫారెన్ లాంగ్వేజ్, ఇంగ్లీష్ భాషపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెండో దశ నాడు-నేడు పనుల్లో భాగంగా పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతుల నిర్మాణాలను పరిశీలించారు. ఆయన వెంట హెచ్ఎం బి.సుమతి ఉన్నారు.

విద్యార్థులకు క్రికెట్ కిట్ల అందజేత

ప్రజాశక్తి -దేవరపల్లి

యాదవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కెనరా బ్యాంక్ మేనేజర్ సునీల్ కుమార్ గురువారం క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో హర్ష కెనరా బ్యాంక్ సిబ్బంది ఎస్ఎంసి చైర్మన్, దేవరపల్లి మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌కె.ముస్తఫా, ఆరేటి సూర్యనారాయణ, హెచ్ఎం శేషగిరి రావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్‌గా జెసి


బాధ్యతలు స్వీకరిస్తున్న జెసి

ప్రజాశక్తి - కాకినాడ

తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్‌గా జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలాక్కియ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు చైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వహించిన దూలం పద్మ వెంకన్నబాబు పదవీకాలం ముగియడంతో ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌ఛార్జ్‌గా ఇలక్కియ విధులను చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వివిఎల్ఎన్ఎస్.వరప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తుమ్మలపల్లి జయకృష్ణ, జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప అధికారి ఇన్‌ఛార్జ్ కె.కిషోర్, సిబ్బంది డిరవి కుమార్, ఎవిఎస్.నాగేంద్ర కుమార్, ఎస్. రాజు, ఎం.శ్రావ్య, టి.సాయి వెంకటరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని రాజపూడి గ్రామంలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎఇ రత్నాలరావు తెలిపారు. 11 కెవి రాజపూడి ఫీడర్, మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయడం జరుగుతుందన్నారు. వినియోగదారులు, రైతులు తమకు సహకరించాలని కోరారు.

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

బాధితులకు చెక్కును అందిస్తున్న మంత్రి వనిత

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను హోమ్ శాఖ మంత్రి తానేటి వనిత పలువురు బాధితులకు అందజేశారు. గురువారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో రెండు కుటుంబాలకు రూ.6 లక్షల చెక్కులను మంత్రి అందించారు. చాగల్లు మండలం కలవలపల్లికి చెందిన నిమ్మగడ్డ హిమ వరలక్ష్మికి రూ.5 లక్షలు, గూడూరి మణి (నందిగంపాడు) రూ.లక్ష చెక్కులను అందుకున్నారు. కలవలపల్లికి చెందిన నిమ్మగడ్డ సూరిబాబు ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. వారి కుటుంబానికి అండగా నిలుస్తూ.. మంత్రి తానేటి వనిత ప్రత్యేక విజ్ఞప్తితో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.5 లక్షలను మంజూరు చేశారు. గూడూరి మురళీకృష్ణ కుమారుడు గూడూరి జయ గణేష్ ఐదు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. ఆ కుటుంబానికి సిఎంఆర్ఎఫ్ క్రింద రూ.లక్ష చెక్కును మృతుని తల్లి గూడూరి మణికి మంత్రి అందజేశారు.

అధ్వాన రోడ్లకు మరమ్మతులు చేయాలి

ప్రజాశక్తి -గోకవరం

అధ్వానంగా మారిన రోడ్లను వెంటనే నిర్మించాలని జనసేన జగ్గంపేట నియోజకవర్గం ఇన్‌ఛార్జి పాటంశెట్టి సూర్యచంద్ర డిమాండ్ చేశారు. గురువారం గోకవరం నుంచి తంటికొండ, గోకవరం నుంచి రంపయర్రంపాలెం వెళ్లే రోడ్లలో జనసేన, టిడిపి కలిసి పాదయాత్ర చేసి నిరసన తెలిపాయి. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గోకవరం నుంచి రంపయర్రంపాలెం, తంటికొండ గ్రామాల వరకు 4 కిలోమీటర్ల మేర రోడ్డు కూడా కనీసం మనుషులు వెళ్లలేని పరిస్థితిలో ఉందన్నారు. రాత్రి సమయంలో ఇలాంటి రోడ్లలో ప్రయాణం చేస్తే ప్రమాదాలకు గురవుతారన్నారు.

సచివాలయం, హెల్త్ క్లినిక్ ప్రారంభం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

కాతేరు గ్రామపంచాయతీ సచివాలయం-3, సచివాలయం-4, సచివాలయం-5లో గురువారం నూతనంగా నిర్మించిన సచివాలయం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైసిపి రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివద్ధి అనేది గ్రామ స్థాయి నుంచి ఉండాలని అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పరిపాలన అనేది ఎప్పుడు ఒకచోటే కేంద్రీకృతం కాకూడదని అందరికీ అందుబాటులో ఉండాలని జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే సచివాలయ వ్యవస్థను ప్రారంభించారని చెప్పారు. దీని వల్ల ప్రజలకు తగిన సేవలను సకాలంలో అందజేస్తారని తెలిపారు. పరిపాలనలో కనీవిని ఎరుగని స్థాయిలో సంస్కరణలు తీసుకొచ్చి జగనన్న ప్రజా పాలకునిగా ఈ దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఆచంట సుబ్బారాయుడు, ఆచంట కల్యాణ్, యెజ్జు వాసు, మద్ద దుర్గారావు, మానుకొండ వెంకట్రావు, గంగిపాముల సురేష్, ఈతకోటి విజయ్, పెనుమాక సునీల్, ఈనపాల కృష్ణంరాజు, ఈతకోట ప్రదీప్, ఎలిపే మహేష్, విప్పర్తి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సిహెచ్‌సికి బెంచీలను అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

సిహెచ్‌సికి లయన్ క్లబ్ వితరణ

ప్రజాశక్తి - తాళ్లరేవు

స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తాళ్లరేవు లయన్స్ క్లబ్ బెంచీలను వితరణ చేశారు. బ్లడ్ టెస్టింగ్ ల్యాబ్ కు వచ్చే గర్భిణీ స్త్రీలకు, రోగులు కూర్చోవడానికి పడుతున్న ఇబ్బందులను గమనించి వైద్యులు, సిబ్బంది ఈ విషయాన్ని హాస్పిటల్ డైరెక్టర్ బి. శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న లయన్స్ క్లబ్ సభ్యులు ఆదినారాయణ 3 బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌సి. వైద్యులు శిరీష, అరవింద్, సిహెచ్‌సి డైరెక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చోడే శ్రీనివాస్, రాయప రాజు, ఆదినారాయణ, భగవాన్, హెడ్ నర్స్ సరళ, ల్యాబ్ టెక్నీషియన్ మాధవన్ పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, రాజోలు తాలూకా మలికిపురం మండలం, కత్తిమండ - పల్లిపాలెం గ్రామం తాలూకా కొప్పాడి భూలోకం గారి కుమారుడు కొప్పాడి శ్రీనువాసరావు తరుపున ప్రజానీకానికి తెలియజేయునది.

నా క్లయింట్ మే నెల 2023వ సం॥ ఆఖరి వారంలో అమలాపురం పట్టణం నుండి తన గ్రామం అయిన కత్తిమండ - పల్లిపాలెం తన మోటారు సైకిల్‌పై వెళ్ళుచుండగా లక్కవరం బ్రాంచ్ కెనరా బ్యాంక్‌కు చెందిన తన ఎకౌంట్ నెం. 6126104000011 నకు చెందిన సంతకాలు మాత్రమే పెట్టబడి ఉన్న ఈక్రింది నెంబరు గల 8 ఖాళీ చెక్కులు పడిపోయినవి. **చెక్కు నెంబర్లు 310119, 310120, 310123, 310124, 310126, 310127, 310128, 310129** నెంబర్లు గల చెక్కులు పడిపోయినవి. కావున పై నెంబరు గల 8 చెక్కులు ఎవరికైనా దొరికిన యెడల తక్షణం నా క్లయింట్‌కు గాని, నా క్లయింట్ తరుపున నాకు గాని తెచ్చి యివ్వవలసినదిగా కోరుచున్నాను. వారికి తగిన పారితోషకం ఇవ్వబడును. అట్లు కాకుండా సదరు 8 సంతకాలు మాత్రమే చేసియున్న ఖాళీ చెక్కులను దుర్వినియోగం చేసిన యెడల వారిపై చట్ట ప్రకారం తగిన సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొన బడును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

భీమవరం, ది.10-11-2023

DEGALA SRINIVASA RAO
Advocate, Bhimavaram
Cell: 9848212638

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

A.S. 212/2014
I.A. No. 389/2023
I.A. No. 390/2023

పిటీషనరు/ Appellant:
Pentapati Satyanarayana
AND
రెస్పాండెంట్లు:
Nunna Pattenna (died) and Others

R-8: Nunna Sri Lakshmi, D/o. Nunna Pattenna, G2, R/o. Door No. 10-3-33, Nunna Ravera Apartments, Maduri vari Street, Ramaraopeta, Kakianada.

పై నెంబరు అప్పీలులో 1వ రెస్పాండెంటు నున్న పట్టెన్న గారు చనిపోయినందున మిమ్ములను వారసులుగా చేర్పించమని మరియు LR పిటిషను దాఖలు చేయడంలో అయిన Abatment Setaside చేయించమని కోరుచూ పై పిటీషన్లు దాఖలు చేసి వున్నారు. సదరు పిటీషన్లులో మీ హాజరు నిమిత్తం **ది. 28-11-2023 వాయిదా అయి వున్నది.** మీకు ఆక్షేపణలు వున్న ఎడల ఆరోజు **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టులో హాజరు అయి తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించడమగును.

పి.రామకృష్ణ
ఎం.సత్యనారాయణ
కాకినాడ ఎం.చైతన్యకుమార్
22-11-23 అడ్వకేట్స్, కాకినాడ

In the Court of the VIIth Additional Junior Civil Judge, Kakinada
O.S. No. 887/2022

Between:
Chinta Satyanarayana Reddy and another ...Plaintiffs
AND
Nallamilli Venkata Ramakrishna Reddy and Other's ...Defendants

Defendant's
D-1: Nallamilli Venkata Ramakrishna Reddy, S/o. Subba Reddy, age 53 years, Business, R/o. Door No. 13-225, Lakshmi Narasapuram, Gollalamamidada, Pedapudi Mandal, East Godavari District, AP 533344.
D-3: Tadi Mahalakshmi, W/o. Ramachandra Reddy, aged 54 years, R/o. Door No. 1-128, Gollalamamidada, Pedapudi Mandal, East Godavari District, AP 533344.
D-8: Nallamilli Surendra Reddy, S/o. Venkata Ramakrishna Reddy, aged 29 years, Business, R/o. Door No. 13-225, Lakshmi Narasapuram, Gollalamamidada, Pedapudi Mandal AP 533344.
D-9: Nallamilli Yashwant Reddy, S/o. Venkata Ramakrishna Reddy, aged 27 years, Business, R/o. Door No. 13-225, Lakshmi Narasapuram, Gollalamamidada, Pedaudi Mandal, AP 533233.

పై నెంబరు దావాలో 1వ, 2వ, 8వ మరియు 9వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్సు పంపినను మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 1-12-2023వ తేదీకి వాయిదా వేసినారు.** కావున మీరు ఆరోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

సిహెచ్.సాయిబాబారెడ్డి
నల్లమిల్లి వెంకట ప్రసాద్‌రెడ్డి
అడ్వకేట్, డోర్ నెం.13-192
ఎల్.ఎన్.పురం, గొల్లలమామిడాడ
సెల్:9490904444

In the Court of the Hon'ble Senior Civil Judge, Bhimavaram
E.A. No. of 2023 in **E.P. No. 47/2022**
in **O.S. No. 137 of 2015**

Between:
Sutapalli Satyanarayana ...Petitioner/ DHR/ Plaintiff
AND
Kadali Lakshmi Naga Venkata Ramana Kumar ...Respondent/JDR/Defendant

Address:
Relationship Manager, Kotak Mahindra Bank Ltd., D.No. 2-31-8, Brindavanam Road, Srinagar Colony, Bhanugudi Center, Kakinada - 533003, East Godavari Dt., A.P.

Summons by way of Paper Publication

1. Whereas the petitioner has instituted an application for recovery of debts due to the petitioner under Order 21, Rule 1, clause 1 for hearing **on 13-12-2023.**
2. Take notice that in default of your appearance on the day mentioned herein before this Hon'ble Court, the proceedings will be heard and determined in your absence.

By order of this Hon'ble Court
Date: 10-11-2023
Bhimavaram **A.SURIBABU,** Advocate
Date:23-11-23 Advocate for the Petitioner

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT RAMACHANDRPAURAM
O.S.No. 365 of 2022

Between:
Canara Bank, A Government of India Undertaking having got its Registered Office at Bangalore and Branches all over India and One Such Branch at Ramachandrapuram, Presently Represented by its Branch Manager. ... Plaintiff
AND
1. ODURI PATTABHI RAMAYYA PROP OF SS VAIBHAV FURNITURE.,
2. SAYAMBARAPU SIVA KRISHNA ...Respondents/Defendants

To
D-1: ODURI PATTABHI RAMAYYA PROP OF SS VAIBHAV FURNITURE., SON OF SURYA-NARAYANA, AGE 47 YRS., RESIDENT OF DOOR NO. 5-148., RAJAKA VEEDHI, VELLA., RAMACHANDRAPURAM MANDAL., EAST GODAVARI DIST., RAMACHANDRAPURAM JCJC SUMMONS.

Please take notice that the above named Plaintiff Bank has filed the above suit for recovery of amount., against you that the said suit, stands posted to **05-12-2023** for your appearance. On that you have to appear in person or through an Advocate **at 10-30 A.M.** before the Court referred above. Otherwise, the above case will be decided exparte.

(BY ORDER OF THE COURT)

R.V.G.SUBBA RAO, BSCBL
(MANI BABU)
RAMACHANDRAPURAM ADVOCATES FOR PLAINTIFF
Dt. 22-11-2023 RAMACHANDRAPURAM


ఎంఎల్‌కు ద్వారంపూడికి నిర్వాహకుల స్వాగతం

సురుచి రెస్టారెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ శాంతినగర్ మదర్ థెరిసా విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సురుచి రెస్టారెంట్‌ను కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. రెస్టారెంట్ ఎమ్‌డి ఎన్.రాజేష్, శ్రీనివాస్ మాట్లాడారు. కాకినాడ నగరంలో మంచి రుచులతో కూడిన వెజ్ రెస్టారెంట్ ను ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చామని తెలిపారు. వివాహాది శుభకార్యాలకు రెస్టారెంట్ నుంచి అన్ని రకాల ఆర్డర్స్ సరఫరా చేస్తామని ఆయన ప్రజాశక్తికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్వారంపూడి వీరభద్ర రెడ్డి, రాష్ట్ర రైస్ మిల్లుల అసోసియేషన్ ప్రెసిడెంట్ ద్వారంపూడి వీరభద్రారెడ్డి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, డివిజన్ కార్పొరేటర్ పలక సూర్యకుమారి కంపర బాబ్జి, కర్రి వీరారెడ్డి గణపతి పాల్గొన్నారు.

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 149/2015 in **E.P. 36/2023**

Between:
పతివాడ శ్రీనివాసరావు ...DHR/ Plaintiff
AND
వనపర్తి ఆనందరావు (died) మరియు ఇతరులు ...JDRs/ Defendants

To:
JDR No-2: వనపర్తి సీతారత్నం, W/o. లేటు ఆనందరావు, 60 సం॥లు, గృహిణి, డో.నెం. 1-254, గోపాలపట్నం గ్రామం, తొండంగి మండలం, కాకినాడ జిల్లా.
JDR No-5: వనపర్తి బేబి, D/o. లేటు ఆనందరావు, 28 సం॥లు, గృహిణి, డో.నెం. 1-254, గోపాలపట్నం గ్రామం, తొండంగి మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు E.P లో 2వ మరియు 5వ JDR లు అయిన వనపర్తి సీతారత్నం మరియు వనపర్తి బేబి లు అనే మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సదరు E.P. 36/2023 లో ఎన్నిసార్లు నోటీసులు పంపించిన సదరు నోటీసులు మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఉత్తర్వులు ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, మీరు **ది. 07-12-2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమయినా ఉన్నచో తెలియజేసుకొన వలసినదిగా ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది. మీరు అలా హాజరు కానిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.

//By Order of the Hon'ble Senior Civil Judge Court, Pithapuram//

G.SURYA PRAKASH RAO
Advocate, Pithapuram
Cell: 7013642337

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 1077/2023
O.S. No. 34/2023

Between:
M/s. Sri Pyndah Venkanna Rama Krishnayya High School Committee, Drakasharamam, represented by its Correspondent Sri P.S. Jaganadha Satya Prasad, S/o Sri Rama Krishna Murthy, Hindu, aged 69 years, resident of Kakinada, East Godavari District. ...Petitioner
AND
1) Magapu Ammiraju, S/o M.Ramayya, Hindu, aged 54 Years, 7-117, Magapu vari Street, Draksharamam village, Ramachandrapuram Mandal, East Godavari district, presently Dr. B.R.Ambedkar Konaseema District
2) Nama Venkanna Babu, S/o N Venkatarayudu, Hindu, aged 54 years, 6-32, Biyyampeta,Near Govt Hospital, Draksharama village, Ramachandrapuram Mandal, East Godavari district, presently Dr.B.R.Ambedkar Konaseema district
3) Yatla Nageswara Rao, S/o Yatla Apparao, Hindu, aged 42 years Bestha Veedhi, Draksharamam village, Ramachandrapuram Mandal, East Godavari district, presently Dr.B.R.Ambedkar Konaseema district
4) Muppanapalli Ganesh, S/o M.Sriram murthy, Hindu, aged 38 years, 4-140, Velampalem Road, Gunnayatumu Near Draksharamam Village, Ramachandrapuram Mandal, East Godavari district, presently Dr.B.R.Ambedkar Konaseema district.
5) Sampathi Satyanarayana Murthy, S/o Venkateswarlu Hindu, aged 50 near church, Draksharamam village, years, 1-60, Sukravarapupeta, near Church, Draksharama Village, Ramachandrapuram Mandal, East Godavari district, presently Dr.B.R.Ambedkar Konaseema district
6) Sayyad Fazil, Father name not known, Muslim, aged 38 years,Surya street opposite BSNL,1st ward, Velampalem village, Ramachandrapuram Mandal, East Godavari district, presently Dr. B.R.Ambedkar Konaseema district
7) Saladi Brahmaji Rao, S/o Ammanna, Hindu, aged 75 years, resident of 2- 233, Karri vari Street, Draksharama village, Ramachandrapuram Mandal, East Godavari district, presently Dr. B.R.Ambedkar Konaseema district.
8) Anisetti Appa Rao, S/o Anisetti Ramakrishna, Hindu, aged 46 years, 3-62, Draksharama street, Jagannayakulapalem,. Ramalayam Street, Draksharam Village, Ramachandrapuram Mandal, East Godavari district, presently Dr. B.R.Ambedkar Konaseema district.
9) Bandi Satya Veerabahadra Rao, S/o Naga Bhiranna, Hindu, aged 37 years, 8-134, sakshivali street, Draksharamam village, Ramachandrapuram Mandal, East Godavari district, presently Dr. B.R.Ambedkar Konaseema district.
10) Pendra Bala Krishna (Rishi), father's name not known, Hindu, aged 24 years, Stadium backside, Biyyampeta, 5th ward, Draksharama Draksharama village, Ramachandrapuram Mandal, East Godavari district, presently Dr.B.R.Ambedkar Konaseema district.
...Respondents

పై నెంబరు దావాలో వాదులు యొక్క షెడ్యూలు ఆస్తి వారి స్వాధీనాన్ని ఏవిధంగాను జోక్యం చేసుకోకుండా కోర్టు ద్వారా ఇంజక్షన్ ఉత్తర్వులు కోరుచూ ప్రతివాదులపై అటువంటి సమాలోచన గల వారిపై Representative Capacity దావా దాఖలు చేసియున్నారు. కావున సదరు దావాలో ప్రతివాదులుగా చేరి కేసు వాదించుకొనుటకు ఆసక్తి గలవారు పై కోర్టు వారి ఎదుట **ది. 07-12-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, అడ్వకేటు ద్వారా గాని హాజరు కావలెను అని యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

ఆస్తి షెడ్యూలు: ద్రాక్షారామం గ్రామం, ఆర్.యస్. నెం. 249/2లో పూరా య. 3.84 సెంట్లు తూర్పు వైపు య. 3.00

రాజమండ్రి **మద్దూరి సాయిభాస్కర్ శంకర్**
24-11-2023 అడ్వకేటు, రాజమండ్రి